A అడల్ట్స్ ఓన్లీ

# మనసైన మగువ

## వడలి రాధాకృష్ణ

''ఆంటీ... ( ంటీ...వున్నారా'' అంటూ వచ్చిన విరజను ఁ ‍ాసి తడబడిపోయాడు వంశీ.

ఎట్టెదుట మన్మ ‍మొలకలా అకస్మాత్తుగా ప్రత్యక్షమైన విరజ అతడిల్ అంతులేని అలజడి రేకెత్తించింది. ఏ ముహూర్తాన ఆ అ ‍మ్మాయితో తొలిచూపు పరిచయమేర్పడిందో కాని ఆ క్ష ‍ం నుంచి వంశీ మనసులో ముందెన్నడూ ఎరుగుని ‍త్త కొత్త భావాలు చెలరేగిపోతున్నాయి. ఆమె ఎదు ‍తే అలజడి.. లేకపోతే ఆరాటం.

వంశీ ఉద్యోగరీత్యా ‍ల్లితో కలిసి ఈ ఊరు ‍టీవలే వచ్చాడు.

కొలీగ్స్ వెతికిపెట్టి ‍ రెండు గదుల్ల చిన్న పోర్షన్‌లో ప్రవేశించాడు. అదే విరజ వాళ్ళ బంగ్లా వెనుక వున్న చి ‍ ) సెపరేట్ పోర్షన్.

తొలిచూపులోనే మంత్రి ‍ చినట్లు ఆమె వశమైపోయి ‍ ఎ అతని హృదయం. ఆమె పరిస్థితి కూడా తన ‍ లాగే వుందని నును సిగ్గు మెరుపులు-వాలు చమక్కులు-ద ‍ గని చిరునవ్వులు అతనికి ‍ ప్పక చెప్తున్నాయి.

విరజ లీడింగ్ లాయ ‍ విశ్వనాథంగారి అమ్మా ‍ యి. ఈమధ్యే డిగ్రీ పూర్తి చేసి కమ ‍ యమైన కలలు కంటున్న క ‍ ంద నపు బొమ్మ, కడిగిన ము ‍ ం. అందానికి తోడు చలా ‍ కీ తనం, చురుకుతనంతో ‍ చూపరులను కడగంటి చూపుతో కట్టిపడేస్తుంది.

వంశీ పోస్టుగ్రాడ్యుయే ‍ ట్ చేసి లెక్చరర్‌గా వచ్చాడ ‍ . సూదంటురాయిలాంటి ‍ చూపులతో కన్నె ఎదలకు గాలం వే ‍ సేలాగే ఆరడుగుల అందమైన పర్స ‍ నాలిటీ, శ్రద్ధలేనట్లు చెరిగి వున్న ఒత్ ‍ తైన క్రాపు. సాదా ప్లెయిన్ డ్రెస్ అతని ‍ అందానికి మరింత విలక్షణమైన ఆకర్ష ‍ ణను ఆపాదిస్తుంది. అతడికి మనసి ‍ చ్చుకొంది విరజ.

''ఆ.. అమ్మ.. లే.. లేదు ‍ బెదురుతో సంకోచంతో తడబడి ‍ పో తున్న అతన్ని చూసి చిలి ‍ పి చిరునవ్వు విసిరింది.

అతను అదిరిపడ్డాడు.

గుండె దడదడలాడిం ‍ ది. నుదురంతా చిరు చెమట కప ‍ మ్ముకొచ్చింది.

''చలివిడి ముద్ద'' ఆమె ‍ గ తాళిగా నవ్విన ఆ నవ్వు పు ‍ వ్వు బాణంలా అతని గుండె ‍ లో వలపు గాయం చేసి రెప్ప ‍ పాటులో మాయమైంది.

''అనుమానం లేదు. స ‍ మ్ థింగ్ ఈజ్‌దేర్'' ఆవిడ మనసులో నామీద ఏదో వుంది లేకపోతే అంతమాట అంటుందా. అలా కన్నుగీటి మరీ కవ్విస్తుందా. ఎంతమాటంది.. తను చలివిడి ముద్దా. దాని అర్థం ఏమిటి. తాను ఎంత విప్పి చెప్తున్నా కదలిక లేని మనిషిననేగా.

ఇలా ఆలోచిస్తూంటే వంశీకి ఉద్రేకం పెరిగిపోతోంది. మంచికి మర్యాదకు పోయి నిగ్రహం పాటిస్తుంటే ఏమీ తెలియని దద్దమ్మననుకుంటోంది. ఈసారి కనపడనీ చెప్తాను అనుకున్నాడు.

నిజానికి వంశీ మనసు కూడా విరజ ప్రేమకోసం తహతహలాడుతోంది. మొదటి చూపులోనే ఆమె పట్ల అతనికి ఎనలేని అనురాగం ఏర్పడింది. ఆనాటి నుండి అతనికి నిద్ర కరువైంది. సంస్కారం, విజ్ఞత వున్న బాధ్యత కలిగిన యువకుడిగా తను తొందర పడలేకపోతున్నాడు. తమ ఇద్దరిమధ్య గల అంతస్థు భేదం కూడా అతనిని అడుగు ముందుకేయనీయడం లేదు.


కాలం గడుస్తోంది. అంకురించిన ప్రేమ మొలక తీగలై సాగి హృదయాల్ని ప్రణయ పాశాలతో బంధిస్తోంది. ఒకరిని వీడి ఒకరు నిలువలేని తీవ్ర ప్రణయావేశంలో ఇద్దరూ తలక్రిందులైపోతున్నారు. తపించిపోతున్నారు.

కూతురు తీరులో ఏదో వింత మార్పు కనిపెట్టింది తల్లి శారద. ఎప్పుడూ పరధ్యాన్నంగా వుంటుంది. సరదాగా ఉండదు సరికదా తిండీ కూడా సరిగా తినడం లేదు. అల్లరి చేష్టలూ, కూనిరాగాలూ, తల్లిదండ్రులతో చిలిపి తగాదాలు లేవు. ఒంటరిగా తన గదిలో కలల లోకంలో విహరిస్తూ వుంటుంది. దీనికంతకూ కారణం తమ గెస్ట్ హౌస్‌లో ఉంటున్న ఆ లెక్చరర్ వంశీయేనని గ్రహించింది శారద. వచ్చిన కొత్తలో ఆ కుర్రాడు చక్కనివాడు, విద్యాధికుడు, మంచి వినయ విధేయత కలవాడని తనూ మెచ్చుకొంది. అందుకే విరజ అతనితో కాస్త స్నేహంగా మసలుతున్నా పెద్దగా పట్టించుకోలేదు. ఆడపిల్ల తల్లిదండ్రులు భయ



పడే ప్రవర్తన కాదు ఆ అబ
యిది- బుద్ధిమంతుడు అనుకొం
కానీ ఇప్పుడు చూస్తే కూతురు అత
వలలో పడినట్లు తెలుస్తోంది.

శారద రహస్యంగా వారి కదలిక
కనిపెట్టింది. ఆవిడ అనుమానం ని
మైంది. వ్యవహారం శ్రుతిమించక ముం
కూతురికి 'తగిన' సంబంధం చూ
పెళ్ళి చేసి అత్తారింటికి పంపించెయ్యా
నుకొంది. భర్తతో సంప్రదించింది. స
న్నాడు. వేట మొదలైంది.




"వంశీ నిజం చెప్పు నేను నీ
కావాలా వద్దా" వంటరి సమయ
చూసి నిలువరించింది. "నువ్వు ఇల మీన మేషాలు లెక్క పెడుత కూర్చుంటే నన్నెవడికో కట్టబెట్టేస్తారు" కోపంగా ంది.

వంశీ ధైర్యం చేసి విరజను దగ్గర లాక్కున్నాడు. "విరీ! నష్ట ం చెయ్యమం టావు చెప్పు! మీ వాళ్ళు నీకు మంచి స ంబంధం చెయ్యాలనుకొంటు న్నారు. నేనొక సామాన్యుణ్ణే కదా!"

"నాకు నువ్వు అసామాన్యుడివి వంశీ! నిన్ను మించిన 'మ చి' మరొకటి వుండదు. అసలు నీ మనసే నాకర్థం వడం లేదు."

ఆమె ఆవేశానికి వంశీ చిన్నగా న కున్నాడు.

"ఇంకా అర్థం కాలేదా విరీ ను నాకు కావాలి. నీ చూపు..నీ నవ్వు..నీ నడక..నీ అందం..నీ సర్వం నాది కా లి. నా గమ్యానికి నువ్వు గ నం కావాలి. కానీ...మీ వాళ్ళు"

విరజ అతన్ని అల్లుకుపోతూ.." ంశీ..అవన్నీ వదిలెయ్..ఐ ల యూ వంశీ నువ్వు లేకపోతే నేను లేను."

"నువ్వు లేకుండా నేను మాత్రం బ్రతక గలనా?"

"మరి..ఎందుకింకా?" అదుపు లేని ప్రణయావేశంలో వున్న ఆమె కను తాపం, వెర్రెక్కించే విరహసుగంధం, తొందర చేస్తున్న వయసు వేగం, వంశీ మనసు మారాం చేస్తున్నా విద్య ఇచ్చిన వివేకం తొందర పడనీయలేదు.

"విరీ! క్షణికమైన ఆవేశానికిలోనై తొందరపడి ఆపై నువ్వు బాధపడ్తుంటే నేను భరించలేను! పవిత్రమైన మాంగల్య బంధంతోనే సాంప్రదాయ బద్ధంగా నిన్ను నా జీవితంలోకి ఆహ్వానించాలని నా ఆశయం."

విరజ అతని మాటలకు చలించిపోయింది. ఎంతమంచి మనిషి. ఇంతలో దూరంగా అమ్మ పిలుపు వినిపించి కౌగిలి విడిపించుకొని "అందుకే అన్నా! చలివిడి ముద్దని" చిలిపిగా అతని క్రాఫ్ చెదరగొట్టి వెళ్ళిపోయింది.

"ఏమిటే ఆ అబ్బాయితో ఆ కబుర్లు.. పెళ్ళి కావలసిన ఆడపిల్లవి కాస్త జాగర్తగా వుండు."

"ఏమిటి మమ్మీ కొత్తగా మాట్లాడుతున్నావ్...వంశీ ఎంతో మంచి వాడని నువ్వేగా అన్నావ్"

"అయితే మాత్రం" తన అనుమానం మరీ విడమర్చి కూతురికి చెప్పలేకపోయింది.

విరజ నవ్వుకొంది.

పెళ్ళికాకుండా తానెక్కడ వంశీ ఆకర్షణకు లోనై మచ్చ తెస్తానో అని ఆమె భయం. తన మనసు గ్రహించినా తనను అతనికి ఇచ్చి చెయ్యడం ఇష్టం లేదు. వీళ్ళకు ఆస్థి అంతస్థు ముఖ్యం.

"వింటున్నావా..నేనెందుకు చెప్తున్నానో అర్థం చేసుకో. జడ్జీగారి అబ్బాయిని మాట్లాడా లనుకొంటున్నారు మీ డాడీ...ఆ వంశీతో తిరగటం తగ్గించు. పెళ్ళి కావలసిన పిల్లవి" మరోసారి హెచ్చరించింది శారద కూతుర్ని. అమ్మ భయం అర్థం అయింది విరజకు. ఆవిడ మాటల్లోనే తనకొక మార్గం దొరికినట్లనిపించింది.

"ఏమిటే విరజా! అలా వున్నావ్ ఒంట్లో జ్వరంగాని తగల్లేదు కదా.."

విరజ గాభరాగా దిగాలుగా వుంది.

"అబ్బే జ్వరం ఏం లేదమ్మా!" అంది తడబడుతూ కళ్ళు వాల్చుకొని.

"మరేమిటి?"

"అమ్మా..!"

"ఏమిటో చెప్పు"

"నాకు భయంగా వుందే"

"ఎందుకూ?"

కూతురు నెమ్మదిగా చెప్పిన మాట విని త్రుళ్ళి పడింది శారద.

"ఏమిటే నువ్వంటున్నది?" విరజ తల్లి ఎదురుగా నిలవలేక కళ్ళనీరు నింపు

## సెక్స్ కన్నా తోటపనే మిన్న



**టెన్నిసీలోని ఓ కేబుల్ టీవీ ానెల్ వారు ఓ కొత్త రకం సర్వే నిర్వహి వారు. అమెరికన్ ప్రజల జీవన సరళిని తె లుసుకోవాలని ఉద్దేశించిన ఈ సర్వేలో పాల్ ప్న స్త్రీ, పురుషులను- మీరు దేనికి ప్రాధ ్యం యిస్తారు- సెక్స్ కా, తోట పనికా అని ప్రశ్నించారు. సెక్స్ కే అని సమాధ నం వస్తుందని ఆశించగా, అందుకు విరుద్ధ గా అధిక సంఖ్యాకులు తోట పనికే అని స ాధానమిచ్చారట. సర్వేలో పాల్గొన్న పురు ల్లో 52 శాతం మంది, స్త్రీలలో 53 శాత మంది తాము పడకింటి కాలక్షేపానికంటే తోట పనిలో పొద్దుపుచ్చడానికే ఎక్కువ ష్టపడుతున్నామని చెప్పారు.**

-'నేస్తం'

కొని గదిలోకి పోయి తలుపులు బిగ మకుంది.

శారద గుండెల్లో దడ మొదలై ంది. భయపడినంతా జరిగిం ది. మబ్బులా వుండే కుర్రాడు ఎంత పనిచేసాడు. ని బుద్ధేమైంది. వాడికి దూరంగా వుండ మని చూరిపోస్తూనే వుంది తను. ఇ ్పుడేం చెయ్యడం.. ఆవిడ బాధపడిపోతూ విషయం భర్త చెవిలో ఊదింది. ఆయ ముందు హతాశుడయ్యా డు. విరజ మీద విరుచుకు పడ్డాడు. తర్వాత ఇద్దరూ కలిసి నిదానంగా ఆలోచించారు.

పరిస్థితులతో రాజీపడ్డారు.

''నేను అతన్ని ప్రేమిస్తున్నాను. మిద్దరం ఒకరు లేకుండా మరొకరు బ్రత కలేం. మా ఇద్దరికీ పెళ్ళి చేస్తే మీ పర ు దక్కుతుంది. మీరు ఒప్పు కోకపోయినా గుళ్ళో అయినా మేం పెళ్ళి చేసేసుకుం టాం. మీ ఇష్టం'' అని స్పష్టంగా అల్టిమేటం ఇచ్చేసింది విరజ.

కూతురు పట్టుదల తెలిసిన వాళ్ళ కనుక భయపడ్డారు. అతను మంచి వాడు కనుక నిజాయితీగా పెళ్ళి చేసుకుంట నంటున్నాడు. లేదంటే ప్లేటు ఫిరాయించ వచ్చు.

నాకేం తెలుసు మీ అమ్మాయి ఎ ్కడ తిరిగిందోననీ జారుకుం టే పిల్ల గతేం కావాలి. పరువూ పోతుంది, పిల్లబ్రత కూ పోతుంది.

అతనికిచ్చి పెళ్ళి చేస్తే కూతురు కోరిక తీర్చినట్లవుతుంది, మ పరువూ దక్కుతుంది అనుకొన్నారు బాగా ఆ లోచించి.

పెళ్ళికి క్షణాల మీద ఏర్పాట్లు పూ ర్తయ్యాయి.

నెల తిరక్కుండా వంశీ విరజల వి వాహం సలక్షణంగా జరిగిపో యింది. నిజం గానే గుండెమీద బరువు దించుక న్నట్లు రిలీఫ్ ఫీలయ్యారు విరజ తల్లిదం డ్రులు. కానీ మనసులో ఏదో విచార అసంతృప్తి.

కొత్త పెళ్ళికూతుర్ని ముస్తాబు చే స్తున్నారు స్నేహితులు.

తల్లి అయిష్టంగా దూరంగా వుం పోయింది.

ముహూర్తం వేళవుతోంది.

తల్లి దగ్గరకు వచ్చింది విరజ.

''అమ్మా..నాకు మంచి మాట ి చెప్పకుండానే శోభనం గదిలోకి పంపు తావా..ఏం చెయ్యాలి..ఏం చెయ్య డదో..నువ్వుకాక ఎవరు చెప్తారమ్మా నాకు'' అంది గారంగా.

''అన్నీ తెలిసిన దానవు..నీకు కొత్తగా చెప్పవలసిందేముంటుందిలే'' కోపంగా అని తల తిప్పుకొంది శార.

విరజ అల్లరిగా నవ్వుతూ..''అమ్మా'' అని తల్లిని కౌగిలించు కొని చెవిలో గుసగుసలాడింది.

శారద బిత్తరపోయింది. కూతురి కౌగిలి విడిపించుకొని ''ఏమిటే నువ్వంటు న్నది'' అంది ఆశ్చర్యంగా.

విరజ చిలిపిగా నవ్వింది. తల్లి బు మీద ప్రేమగా ముద్దిస్తూ-

''నిజమమ్మా..నీతోడు''

''ఆ..''

''అంత ఆశ్చర్యపోకమ్మా..మరి ఇప్పుడు చెప్పు..నేను గదిలో ఆ చలివిడి ముద్దను ఏం చెయ్యాలో'' పకపక లాడింది.

శారద తనూ నవ్వు ఆపుకోలేక ఫక్కున నవ్వింది. ''చాల్లే చేసింది చాలు. అక్కడ ఆ అబ్బాయిని ఆట పట్టించకు'' అంటూ రహస్యంగా పండంటి సంసారానికి పది సూత్రాలు వివరించింది.

జరిగింది కలో నిజమో అర్థంకాని పరిస్థితిలో ఉన్నాడు వంశీ. ఆమె మీద తన కెంత ప్రేమ వున్నా తన కోరిక ఇంత సులభంగా నెరవేరుతుందని అతడు కలలో కూడా ఊహించలేదు.

ప్రత్యేకంగా అలంకరింపబడిన గదిలో వలపుజాతర కోసం ఆతృత నిండిన హృదయంతో ఎదురుచూస్తున్నాడు. బయట గాజుల గలగల హాస పరిహాసాల సందడి మధ్య పూలరథంలా లోపలికొచ్చింది విరజ.

పూలచెండులా తన గుండెలపై తుళ్ళిపడి తడబడిపోతూ నిలవరించుకుంటున్న విరజ అతని గుండెలో తుళ్ళింతలు కలుగచేస్తోంది.

''విరీ..నా విరీ..'' అంటూ కలలోలా పలవరిస్తూ ఒళ్ళంతా వలపు ముద్రలు ఒలకబోస్తున్నాడు వంశీ.

''విరీ..! నాకీ సంగతి చెప్పుముందు. మన పెళ్ళికి మీ అమ్మానాన్నల్ని ఎలా ఒప్పించగలిగావ్! నేనసలు ఊహించ లేదు సుమా. మరెవరితోనైనా నీ పెళ్ళి అయిపోతే నేనేం కావాలి అని ఎంత దిగులు పడ్డానో, తెలుసా! అసలు ఏం మంత్రం వేశావ్ వాళ్ళకి..?!''

అతని గుండెల మీద జాజి మాలలా వాలి అరమోడ్పు కళ్ళతో అల్లరిగా కన్ను గిలికి..''ఏముంది 'ఇది' రెండు నెలల క్రితమే జరిగిపోయిందన్నాను. అంతే!'' అంది.

ఆ 'ఇది' ఏమిటో ఆమె వేసిన మంత్రమేమిటో గ్రహించిన వంశీ అమాంతం ఆమెను తన బిగికౌగిలిలో బంధించి ''అమ్మదొంగా! భలే ప్లాన్ వేసావే! ఎంతైనా నాకు మనసైన మగువవి కదా..'' అన్నాడు.

అంతలోనే అలకగా..''ఎంత పని చేసావ్ విరీ...ఇదంతా మీ వాళ్ళు నిజమని నమ్మితే...నన్ను గురించి ఎంత నీచంగా అనుకొంటారో కదా'' అని బెంగపడ్డాడు.

''ఆ భయం లేదులే..అమ్మకి అదంతా అబద్ధపు శోభనమని నిజం చెప్పి మరీ వచ్చాను'' అంది పకపక నవ్వుతూ.

బయట వెన్నెల ప్రవాహం.

లోపల ఉక్కిరిబిక్కిరి చేస్తూన్న వలపు వసంతం.

✪

